


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


## నిజామాబాద్
## కామారెడ్డి

ఆదివారం 19 అక్టోబర్ 2025 7 పేజీలు




# స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన రద్దు






### - రేవంత్ సర్కార్ నిర్ణయం
### - స్థానిక ఎన్నికల్లో కొత్త అవకాశాలు
### - స్థానిక రాజకీయాలపై ప్రభావం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం జరిగిన కేబినెట్ భేటీలో స్థానిక సంస్థల (లోకల్ బాడీ) ఎన్నికల్లో ఒక కీలక నిర్ణయం తీసుకోవడం జరిగింది. గతంలో ముగ్గురు పిల్లలు సంతానం ఉన్న అభ్యర్థులు సర్పంచ్ ఎన్నికల్లో పాల్గొనడానికి అనర్హులుగా ఉండేవారు. అయితే, ఈ నిబంధనను రద్దు చేయడం ద్వారా వీరికి కూడా పోటీ హక్కు కల్పించడం చట్టపరంగా ఆమోదించబడింది. ఇప్పటి వరకు ముగ్గురు పిల్లలున్న అభ్యర్థులు పోటీకి అర్హత లేని కారణంగా తమ రాజకీయ ప్రతిభను ప్రజా మద్దతు పొందించే అవకాశాన్ని కోల్పోయేవారు. కొత్త నిర్ణయం ప్రకారం, వారు కూడా ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయవచ్చు.

2లో

# నగరంలో కానిస్టేబుల్ దారుణ హత్య

### - ప్రమోద్‌ని కత్తితో పొడిచిన పాత నేరస్థుడు రియాజ్.. - సంచలనం సృష్టించిన ఘటన..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. పోలీసు కానిస్టేబుల్‌ను పాత నేరస్తుడు దారుణంగా హత్య చేశాడు. కత్తితో ఛాతిలో పొవడంతో కానిస్టేబుల్ ఘటన స్థలంలోనే కుప్పకూలి పోయాడు.. ఓ కేసులో నిందితుడిని అరెస్టు చేసి బైక్‌పై తీసుకొస్తుండగా.. కానిస్టేబుల్ ను కత్తితో పొడిచి నేరస్తుడు రియాజ్ పరారయ్యాడు ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టిస్తోంది.నిజామాబాద్ నగరంలోని నాలుగో రాణా పరిధిలో ఉన్న వినాయక్ నగర్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. నాలుగో టౌన్ పోలీసు స్టేషన్లో విధులు నిర్వర్తించే కాని స్టేబుల్(సీసీఎస్) ప్రమోద్ హత్యకు గుర య్యాడు. నగరంలోని హన్మీ కాలనీకి చెందిన బైక్ చోరీ నిందితుడు రియాజ్ను పట్టుకునేందుకు సీసీఎస్ ఎస్సై విట్టల్, కాని స్టేబుల్ ప్రమోద్ వెళ్లారు. ప్రమోద్ బైకుపై రియాజ్ను వెనుక కూర్చోబెట్టుకొని తీసుకొస్తుండగా వెనుక నుంచి రియాజ్ (మిగతా 2లో)










### మిల్లుల వద్ద వెంటదివెంట
# ధాన్యం అన్ లోడింగ్ జరగాలి

### - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
### - ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కొనుగోలు కేంద్రాల నుండి పంపించిన ధాన్యం నిల్వలను రైస్ మిల్లుల వద్ద వెంటదివెంట అన్ లోడింగ్ చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ధాన్యం దిగుమతి చేసుకున్న వెంటనే ట్రక్ షీట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. బోధన్ డివిజన్ లోని రుద్రూర్, పోతంగల్ మండల కేంద్రాలతో పాటు కోటగిరి మండలం కొత్తపల్లిలో ఐ.కె.పీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌తో (మిగతా 2లో)



# స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన రద్దు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రేవంత్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలలో విశేష స్పందనను సృష్టిస్తోంది. ముగ్గురు పిల్లలున్న ఆశావహులు కూడా ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ చట్టపరమైన మార్పు స్థానిక రాజకీయాల్లో పోటీని విస్తరింపజేస్తూ, మరింత మంది నాయకులకు ప్రజా సేవలో పాల్గొనే అవకాశం కల్పిస్తుంది. రాజకీయ విశ్లేషకులు ప్రకారం, ఇది స్థానిక పాలనలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ దిశలో ఒక గొప్ప ముందడుగు. ఎల్లప్పుడూ పరిమితి కారణంగా రాజకీయాల్లో ప్రవేశించలేని వ్యక్తులు కూడా ఇప్పుడు పోటీకి సిద్ధమవుతున్నారు. ఈ నిర్ణయం తెలంగాణలో స్థానిక రాజకీయాల్లో గణనీయమైన మార్పును తీసుకురాగలదు. ముగ్గురు పిల్లలున్న అభ్యర్థులు పోటీ చేయడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మరింత ప్రత్యక్ష ప్రతినిధులను ఎంచుకునే అవకాశాలు పెరుగుతాయి. ఇది ప్రభుత్వ పాలనలో పారదర్శకత, సామూహిక నియంత్రణను పెంపొందించడంలో సహాయ పడుతుంది. వీటితో స్థానిక ఎన్నికల్లో పోటీ విస్తృతమవడం, ప్రజా సమస్యలపై మరింత స్పందన, నూతన నాయకుల రాకతో ప్రజా సేవా దిశలో కొత్త బలాన్ని అందించగలదు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఈ నిర్ణయాన్ని సానుకూలంగా స్వీకరించి, స్థానిక రాజకీయాల్లో మరింత భాగస్వామ్యం కోరుతున్నారు. ముగ్గురు పిల్లలున్న కొత్త అభ్యర్థులు తమ ప్రజా సేవా ఆశయాలను అమలు చేయడానికి ప్రోత్సాహాన్ని పొందుతున్నారు. పలు రాజకీయ వర్గాలు ఈ నిర్ణయాన్ని ప్రజాస్వామ్య, సమానత్వ దిశలో ముందడుగుగా చూస్తున్నాయి. రేవంత్ సర్కార్ తీసుకున్న ఈ కొత్త మార్పు స్థానిక స్థాయిలో ప్రజల పాలనలో మరింత భాగస్వామ్యాన్ని, నూతన ప్రతిభలకు అవకాశాన్ని కల్పించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో స్థానిక రాజకీయాల పరిపాటిని మారుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




# నగరంలో కానిస్టేబుల్ దారుణ హత్య..

**(మొదటి పేజి తరువాయి)**

ప్రమోద్ ఛాతీలో కత్తితో పొడిచాడు. తీవ్ర రక్తస్రావం కాగా అతణ్ని ఎస్సై, ఇతరులు జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రమోద్ మరణించాడు. అడ్డుపడిన ఎస్సై విట్టల్‌పై కూడా నిందితుడు కత్తితో దాడి చేయగా ఆయన చేతికి గాయం అయింది. దాడి అనంతరం రియాజ్ తప్పించుకుని పారిపో యాడు. జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్‌లో మెయిన్ రోడ్డుపైనే ఈ ఘటన జరిగింది. అదే రోడ్డులో వెళ్తున్న మోపాల్ ఎస్సై తన వాహనంలో ప్రమోద్ను జిల్లా ఆస్పత్రికి మార్గ మధ్యంలోనే ప్రమోద్ మృతి చెందాడు. దొంగ చేతిలో కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన జిల్లా పోలీస్ శాఖలో విషాదం నింపింది. కానిస్టేబుల్ ప్రమోద్ ఇటీవల బదిలీలలో ట్రాఫిక్ విభాగం నుంచి సీసీఎస్కు బదిలీపై వచ్చాడు. 2003 బ్యాచ్కు చెందిన ప్రమోద్కు భార్య ముగ్గురు మగ పిల్లలు ఉన్నారు. రియాజ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. రియాజ్ పై పలు దొంగతనం, హత్య కేసులు, చైన్ స్నాచింగ్ కేసులు పెండింగ్లో ఉన్నాయి. అడిషనల్ ఏసీపీ బసవరెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రికి వచ్చి కానిస్టేబుల్ మృతదేహాన్ని పరిశీలించారు. ఘటనా స్థలాన్ని నగర సీఐ శ్రీనివాసరాజు నాలుగో టౌన్ ఎస్సై శ్రీకాంత్ పరిశీలించారు.

**- ఘటనపై స్పందించిన సిపి...**

కానిస్టేబుల్ ప్రమోద్ హత్యపై సీపీ సాయిచైతన్య స్పందించారు. హత్య జరిగిన సమయంలో అతడిని ఆస్పత్రికి తరలించే విషయంలో ఎస్సై సాయం కోరినా ఎవరూ స్పందించలేదని ఆయన అన్నారు. నగరంలో నడిరోడ్డుపై కానిస్టేబుల్ ప్రమోద్ హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. నిందితుడు రియాజ్?ను శుక్రవారం సాయంత్రం పోలీస్‌స్టేషన్‌కు తీసుకొస్తున్న సమయంలో కానిస్టేబుల్‌ను కత్తితో పొడిచి పారిపోయాడు. ఈ ఘటనపై సీపీ సాయిచైతన్య శనివారం స్పందించారు. సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య దురదృష్టకరమన్నారు. ఈ ఘటన తమను తీవ్రంగా కలిచివేసిందన్నారు. కానిస్టేబుల్ గాయాలపాలైన వెంటనే అతడిని ఎస్సై ఆధ్వర్యంలో ఆస్పత్రికి తరలించామన్నారు. దాడి జరిగిన సమయంలో పోలీసులు సాయం కోసం అడిగితే ఎవరూ కూడా ముందుకు రాలేదని సీపీ పేర్కొన్నారు. ఆటోలని ఆపి ఆస్పత్రికి తీసుకెళ్లాలని కోరితే ఎవరూ స్పందించలేదన్నారు. జనమంతా పక్కనే ఉండి ఫొటోలు.. వీడియోలు తీస్తూ ఉన్నారే తప్ప ఒక్కరు కూడా సాయం చేసేందుకు ముందుకు రాలేదని ఆయన



పేర్కొన్నారు. పోలీసనే కాకుండా ఓ వ్యక్తి రోడ్డుపై పడిపోయి ఉంటే సాయం చేసే గుణం ఉండాలని సీపీ సూచించారు. ఆపద సమయంలో ఒకరికి ఒకరు సాయం చేసుకుం టేనే ప్రాణాలు నిలబడతాయన్నారు. మాకెందు కునే అనే పరిస్థితి ఉండకూడదని వివరించారు. కమిషనరేట్ పరిధిలో పోలీస్ శాఖ ఆహారాత్రులు కృషి చేస్తోందన్నారు. ఎన్నో నేరాలు జరగకుండా పోలీస్ శాఖ కట్టడి చేస్తోందన్నారు. అలాగే అనేక నేరాలను ఛేదిస్తున్నామని స్పష్టం చేశారు. ఇలా ఒక క్రైంను ఛేదించే విషయంలోనే ఈ కానిస్టేబుల్ తన ప్రాణాన్ని కోల్పోవాల్సి వచ్చిందన్నారు. కానిస్టేబుల్‌పై దాడి చేసిన నిందితుడు రియాజ్ సైతం అక్కడి నుంచి పారిపోగా.. ఎవరూ స్పందించలేదన్నారు. ఇప్పటికైనా ప్రతిఒక్కరూ సాయంచేసే బాధ్యత అలవర్చుకోవాలని సూచించారు. అలా పరోపకారం చేస్తే తిరిగి ఎప్పుడో అది మనకు పనిచేస్తుందని చెప్పారు.

**- నిందితున్ని త్వరలోనే పట్టుకుంటాం.. ఐజి చంద్రశేఖర్ రెడ్డి...**

కానిస్టేబుల్ ప్రమోద్‌ను హత్యచేసిన నిందితుడు రియాజ్‌ను త్వరలోనే పట్టుకుంటామని ఐజీ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో ప్రమోద్ అంత్యక్రియలకు ఆయన హాజరయ్యారు. నగరంలో సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను హత్య చేసిన నిందితుడు రియజ్‌ను త్వరలోనే పట్టుకుంటామని ఐజీ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో శనివారం అధికార లాంఛనాలతో నిర్వహించిన ప్రమోద్ అంత్యక్రియలకు ఐజీ హాజరయ్యారు. ప్రమోద్ పార్థీవదేహానికి నివాళులర్పించారు.



బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల విషయంలో ఎట్టిపరిస్థితుల్లో రాజీ పడేది లేదని ఐజీ పేర్కొన్నారు. నిందితుడు రియజ్ కోసం సీపీ సాయిచైతన్య ఆధ్వర్యంలో పోలీసులు బృందాలుగా ఏర్పడి తీవ్రంగా గాలిస్తున్నారన్నారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**- అధికార లాంఛనాలతో కానిస్టేబుల్ అంత్యక్రియలు..**

హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ అంత్యక్రియలను అధికార లాంఛనాల మధ్య శనివారం నిర్వహించారు. రౌడీషీటర్ రియాజ్‌ను స్టేషన్ తరలిస్తున్న క్రమంలో నగరంలోని వినాయక్ నగర్‌లో కానిస్టేబుల్‌పై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో కానిస్టేబుల్ ప్రమోద్ మృతి చెందాడు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం పోలీస్ శాఖ లాంఛనాలతో అంతిమ యాత్రను నిర్వహించారు. నగరంలోని కంఠేశ్వర్‌లోని న్యూ బ్యాంక్ కాలనీలో ఉన్న ప్రమోద్ స్వగృహానికి ఇన్‌స్పెక్టర్ జనరల్ చంద్రశేఖర్ రెడ్డి చేరుకొని నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. అనంతరం అధికారిక లాంఛనాల మధ్య ప్రమోద్ అంత్యక్రియలు నిర్వహించారు. అడిషనల్ డీసీపీ బస్వారెడ్డితో పాటు నిజామాబాద్, ఆర్మూర్,బోధన్ ఏసీపీలు, నగర సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీస్ వెల్ఫేర్ సంఘం ప్రతినిధులు, భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు.

**- అంతకున్ని పట్టిస్తే 50 వేల రివార్డ్..**

కానిస్టేబుల్‌ను హత్య చేసిన రియాజ్‌ను పట్టిస్తే రూ.50 వేల రివార్డు అందిస్తామని సీపీ సాయి చైతన్య తెలిపారు. నిందితుడి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు. నిందితుడి పట్టుకోవడానికి పోలీసుల బృందం వెళ్లిందని సీపీ తెలిపారు. వివిధ దొంగతనాలకు, దోపిడీకి, హత్యలకు పాల్పడిన నిందితుడు షేక్ రియాజ్ (24) గురించి తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సీపీ సూచించారు. రియాజ్‌కు సంబంధించిన సమాచారం తెలిపిన వారికి రూ.50 వేలు రివార్డు అందిస్తామన్నారు. నిందితుడి ఆచూకీ తెలిస్తే డయల్ 100కు గాని 8712659793 లేదా 8712659777 అని నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఆయిల్ పామ్ లక్ష్య సాధనలో
# నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తప్పవు

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిది**



జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు జరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యం కాగా, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, ఆయిల్ పామ్ నర్సరీని నిర్వహిస్తున్న ప్రీ-యునిక్ కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్న క్లస్టర్ల అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలో విఫలమవుతున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒప్పందానికి అనుగుణంగా కృషి చేయని పక్షంలో ప్రైవేట్ కంపెనీపై కూడా చర్యలు తీసుకునే అంశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ఎంతో లాభదాయకమైన ఈ పంట సాగును చేపట్టి రైతులు ఆర్థిక అభ్యున్నతి సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని పదేపదే సూచిస్తున్నప్పటికీ ఎందుకు పురోగతి సాధించలేకపోతున్నారని నిలదీశారు. ఈ పంట వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు సరైన విధంగా అవగాహన కల్పిస్తూ క్షేత్రస్థాయిలో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే, లక్ష్యానికి మించి ఆయిల్ పామ్ సాగు జరుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రస్తుత సమయం ఎంతో అనుకూలమని సూచించారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, మద్దతు ధర, సుదీర్ఘ కాలం పాటు ఏటేటా సమకూరే రాబడి తదితర అంశాలను అర్థమయ్యే రీతిలో వివరిస్తూ, ఆదర్శ రైతులు ఈ పంటను సాగు చేసేందుకు ముందుకు వచ్చేలా చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధన కోసం అవసరమైన తోడ్పాటును అందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె.గోవిందు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, ప్రీ యూనిక్ కంపెనీ ప్రతినిధులు, ఆయా క్లస్టర్ల ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మిల్లుల వద్ద వెంటదివెంట
# ధాన్యం అన్ లోడింగ్ జరగాలి

**(మొదటి పేజి తరువాయి)**

కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. నిర్దేశిత పరిమాణం కంటే ఎక్కువ ధాన్యం తూకం వేయకూడదని, ధాన్యం లోడింగ్, రవాణా కోసం రైతులు ఎవరికి కూడా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని, రైతులను నష్టపరిచే చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. తరుగు, కోతలను అమలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ప్రతి ధాన్యం బస్తాను తప్పనిసరిగా కాంటా చేయాలని, ఆ తరువాతనే మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఎక్కువ సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, సరిపడా గన్నీ బ్యాగులను కేటాయించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా కొనసాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే నిర్దేశిత ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని అన్నారు. రైస్ మిల్లుల నుండి ట్రక్ షీట్లు తెప్పించుకుని వేగంగా ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని సూచించారు. వివిధ కారణాల వల్ల క్రాప్ బుకింగ్ జాబితాలో పేర్లు లేని రైతులు వాస్తవంగా పంట సాగు చేసినట్లయితే, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసుకుని అలాంటి రైతులకు ధృవీకరణ పత్రం అందించాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, ఎక్కడైనా అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, స్థానిక అధికారులు, కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

# స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో వైద్య శిబిరం

**సూర్య ఇందూర్:**




వ్యాధుల మాదిరిగానే హిమోఫిలియా అని ప్రముఖ దంత వైద్య నిపుణులు సీనియర్ వైద్యులు డాక్టర్ నందకుమార్ మరియు వైద్యులు, వక్తలు పేర్కొన్నారు . హిమోఫిలియా బారిన పడ్డామని ఎలాంటి ఆందోళన చెందకుండా మనో ధైర్యంగా ముందుకు సాగినప్పుడే ఎంతటి వ్యాధినైనా అధిగమించి జీవితంలో రాణించవచ్చని సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో హిమోఫిలియా చాప్టర్ VIII డిస్ట్రిబ్యూషన్ఫ్యాక్టర్ ఎస్సే టెస్ట్ మరియు సెల్ఫ్ ఇన్ఫ్యూజన్ ఆఫ్ కాన్సన్ట్రేట్స్ శిబిరానికి హిమోఫిలియా సొసైటీ నిజామాబాద్ చాప్టర్ మరియు ఇంటాస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ కే. నందకుమార్ మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ మనోజ్ సాయి,డాక్టర్ ఇందు గైనకాలజిస్ట్, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, హిమోఫిలియా నిజామాబాద్ చాప్టర్ అధ్యక్షులు విజయానందరావు, సూర్య హెల్త్ ఆర్గనైజేషన్,చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిమోఫిలియా అనేది డయాబెటిస్ మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధుల మాదిరిగానే హిమోఫిలియా ఒక వ్యాధి అన్నారు. ఈ వ్యాధి పట్ల ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. హిమోఫిలియా అనేది ఒక రాజవంశపు వ్యాధిగా గుర్తించడం జరిగిందన్నారు. అయితే ఈ వ్యాధి పుట్టుకతో రావడం మరియు వంశపార్యంపరంగా రావచ్చు లేదా వంశంలో లేనప్పటికీ రూపాంతరం చెందడం వల్ల కూడా రావచ్చు. ఈ వ్యాధి బారిన పడ్డామని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు.. చాలావరకు చాలామంది దీర్ఘకాలిక వ్యాధులైన డయాబెటిస్ బిపి మరియు క్యాన్సర్ అలాంటి వ్యాధుల బారిన పడ్డప్పటికీ వాటిని అధిగమించడం అతి కష్టం కానీ హిమోఫిలియాను తట్టుకొని ఆధిగమించడం కేవలం జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సాధ్యమవుతుందని సూచించారు.. హిమోఫిలియా సొసైటీ అధ్యక్షులు విజయానందరావు ప్రస్తుతం 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ కొన్ని ఏళ్ళ క్రితం హిమోఫిలియా భారిన పడ్డప్పటికీ మనోధైర్యంతో ముందుకు సాగి హిమోఫిలియా వ్యాధిగ్రస్తులు భయాందోళన చెందకుండా వారిలో మనోస్థైర్యం నింపే దిశగా కృషి చేయడం సంతోషకరమన్నారు.. అలాగే దివ్యాంగుల ఉన్నతి కోసం స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి కార్యదర్శి సిద్దయ్య లు స్నేహ సొసైటీని స్వచ్ఛందంగా నెలకొల్పి కొన్నేళ్లుగా ఎంతోమంది దివ్యాంగుల ఉన్నతి కోసం కృషి చేస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే.. వారి బాగోగులతోపాటు ప్రభుత్వం నుండి వారికి రావలసిన హక్కుల కోసం ఎంతో కృషి చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. మరీ ముఖ్యంగా హిమోఫిలియా వ్యాధి వల్ల పిల్లలు పెద్దలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా పాలన యంత్రాంగం మరియు ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లి వారి సంక్షేమం, అభ్యున్నతి కోసం కృషి చేయడం వారిసేవా తాత్పర్యానికి నిదర్శనం అన్నారు. హిమోఫిలియా వ్యాధి బారిన పడ్డప్పటికీ పిల్లలు పెద్దలు ఎక్కువగా ఆటలు ఆడడం దెబ్బలు తగిలించు కోవడం వల్ల మాత్రమే ఎక్కువ ఇబ్బం ది ఎదురుకోవాల్సి వస్తుందని తెలిపా రు.. దెబ్బలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కీళ్లు కండరాళ్లు దెబ్బతినకుండా ఉండడంతో పాటు అంగవైకల్యం బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1500 మంది హిమోఫిలియా వ్యక్తులు ఉండవచ్చని అధికారుల అంచనా అయినప్పటికీ ఈ వ్యాధిగ్రస్తులు ఉన్నవారు హిమోఫిలియా సొసైటీలో వారి పేర్లు నమోదు చేసుకోకపోవడం బాధాకరమన్నారు. ఎందుకంటే స్నేహ సొసైటీ,ఇంటాస్ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అందరికీ చేరే విధంగా కృషి చేస్తున్న నమోదు చేసుకొని వారికి అందకపోవడం బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. హిమోఫిలియా వ్యాధిగ్రస్తులకు సైతం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయంతో పాటు పెన్షన్ ఇతరత్రా వసతులు మరియు పరికరాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం హిమోఫిలియా చాప్టర్ 8 కు సంబంధించిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హిమోఫిలియా సొసైటీ నిజామాబాద్ చాప్టర్ అధ్యక్షులు దాసరి విజయ ఆనందరావు మరియు ఇంటస్ ఫౌండేషన్ రిప్రెసెంటేటివ్ కరుణాకర్,ఎజాజ్, గంగారం తదితరులు పాల్గొన్నారు..

# బీసీ బిల్లు ఆమోదం చేయాలంటూ బంద్

**సూర్య రెంజల్**



42% బీసీ బిల్లును ఆమోదం చేయాలంటూ అన్ని పక్షాల మద్దతు మేరకు బంద్ కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం రెంజల్ మండలంలో ఆయా గ్రామాలలో పాఠశాలను మరియు వ్యాపార సముదాలను స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా పక్షాల నాయకులు మాట్లాడుతూ. .బీసీ బిల్లును అన్ని పక్షాల మద్దతు ఇస్తున్నాం కానీ కేంద్ర వద్ద బిల్లులు ఆగింది అన్నారు ఐక్యంగా పోరాడితేనే బీసీ బిల్లు సెక్షన్ అవుతుంది అన్నారు. బీసీ సంఘాలు ఐక్యంగా ఊగిసలాడకుండా పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు నాగన్న, రాజేశ్వర్, పెద్దలు, జబ్బర్, బోధన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తిక్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, నరసయ్య, కుదుస్, సురేష్ తదితరులు ఉన్నారు.

# జిల్లా కేంద్రంలో జాబ్ మేళా


**- జిల్లా ఉపాధి కల్పనాధికారి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగంలో కల్పించేందుకు ఈనెల 22న బుధవారం రోజు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వన్ టు వన్ రూమ్ నెంబర్ జాబు మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఏం రజినీ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజాంబాద్ జిల్లాలోని ప్రముఖ కంపెనీ వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ కంపెనీలో పలు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఉద్యోగ విద్యార్హతను బట్టి ఎస్ఎస్సి నుండి బీటెక్ ఉద్యోగాల పలు రకాల ఉద్యోగాల జాబ్ మేళాను నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు ఈ ఉద్యోగాలకు వయసు సుమారు 18 నుండి 30 సంవత్సరాలలోపు ఉండవలెనని ఉపాధి కల్పనా అధికారి తెలిపారు నిరుద్యోగ యువకులు ఉద్యోగులకు అర్హులని ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు రెండు సెట్ల బయోడేటా తో పాటు విద్యారత సర్టిఫికెట్లు ఆధార్ కార్డు ఫోటోలతో హాజరుకావాలని సూచించారు మరింత సమాచారం కోసం 7671974009, 988545 3222 గల ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

# బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ మద్దతు

**సూర్య నసురుల్లాబాద్.**



బీసీ జేఏసీ పిలుపుమేరకు శనివారం మండల వ్యాప్తం గా బంద్ విజయవంతంగా జరిగింది. మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో వ్యాపార సము దాయాలు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలలు,హోటళ్లు,దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు. బీసీ బంద్‌కు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అఖిలపక్ష మద్దతుగా నిలవాలని ,బీసీ సంఘాల హక్కు ల కోసం ఈ బంద్ నిర్వహించామ నినాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు గుడిసెల నరసింహు లుగౌడ్,టేకుర్ల సాయిలు,గంపల శంకర్,అల్లం రాము లు,మోసిన్, లక్ష్మణ్, శేఖర్, పోచయ్య, బద్రి, గంగాధర్, భూమయ్య,సాయిలు, రమేష్ కుమార్,పోచెట్టి తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ బంద్ సంపూర్ణం

**- స్వచ్ఛందంగా మూసివేసిన వ్యాపారస్తులు**

**- డిపోలో నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులు**

**సూర్య బాన్సువాడ రూరల్.**



బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం బాన్సువాడ డివిజన్ వ్యాప్తంగా బంద్ విజయవంతంగా సంపూ ర్ణంగా కొన సాగింది. బంద్ కారణంగా బాన్సువాడ పట్టణం సహా పరిసర ప్రాంతాల్లో వ్యాపార సంస్థలు,దుకాణాలు స్వచ్ఛందంగామూసివేయ బడ్డాయి. ప్రజలు, వ్యాపారస్తులు,వివిధ రాజకీయ పార్టీ ల నాయకులు బంద్ కు స్వచ్ఛందంగా సహకరిం చారు. బాన్సువాడ ఆర్టీసీ డిపోలో బస్సులు నిలిపి వేయబడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. పలువురు  ప్రయాణికులు త్రాగు నీరు కూడా దొరకని పరిస్థితిని ఎదుర్కొన్నట్లు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలుపుతూ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ జేఏసీ నేతలు,కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు బందును ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లుకు మద్దతుఇవ్వక పోవ డంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర బంద్ కార్యక్ర మంలోబాన్సువాడ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ఇండస్ట్రీస్ ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి,బాన్సువాడ పట్టణ మరియు గ్రామీణ మండల కాంగ్రెస్ నాయకులు,బీసీ జేఏసీ నాయకులు పిట్ల శ్రీధర్,వనం గంగాధర్, బిజెపి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,శంకర్ గౌడ్, ఆచ్చు కట్ల జీవన్ తదితరులు పాల్గొన్నారు. బంద్ ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ముగిసింది.

# బిఆర్ఎస్, బిజెపి పార్టీల వల్లే బీసీలకు అన్యాయం

**సూర్య- బిక్కనూర్**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దాని తోక పార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీల వల్లే బిసి రిజర్వేషన్‌లు కోర్టుల్లో ఆగిపోయాయని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి ఆరోపించారు. శనివారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీ చౌరస్తా వద్ద పార్టీ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన ఆమె ప్రకారం చట్టసభల్లో ఆమోదించి గవర్నర్‌కు పంపితే, బిజెపి బిల్లును ఆమోదించకుండా ఒత్తిడి తెచ్చారని, కోర్టుల్లో కేసులు వేసి బిసి రిజర్వేషన్లను అడ్డుకున్నారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో కుల గణన జరిపి రిజర్వేషన్లు కల్పిస్తే బిఆర్ఎస్,బిజెపి పార్టీలు ఏకమై బీసీలను మోసం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు తిరుమల్ స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, నీల ఆంజనేయులు, మహిపాల్ రెడ్డి, అందే దయాకర్ రెడ్డి, సిద్ధిరాములు, కోటాన్ స్వామి, జనార్దన్ రెడ్డి, గజ్జె సురేష్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ప్రైవేట్ వాహనాల జోరు

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి పట్టణంలో బీసీ బందుతో రవాణా వ్యవస్థ బంద్ కావడంతో ప్రైవేట్ వాహనాల జోరు కొనసాగింది, ప్రయాణికులపై రెండింతలు మూడింతలు రేట్లతో ప్రైవేట్ వాహనదారులు పెంచి ప్రయాణాన్ని కొనసాగించారు ఏం చేయలేని పరిస్థితిలో ప్రయాణికులు గమ్యాన్ని చేరుకోవడంలో ఇబ్బంది పడటం జరిగింది.

సూర్య
www.suryaa.com
ఆదివారం 19 అక్టోబర్ 2025

# స్థానిక సమరంలో కమలం జెండా ఎగురవేస్తాం

**- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీ కొడుతున్నారు -బిజెపి రాష్ట్ర నాయకులు సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి వెల్లడి**

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వ సించడం లేదని ఛీ కొడుతున్నారని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కమలం జెండా ఎగురవేసి సత్తా చాటుతామని బిజెపి రాష్ట్ర నాయకులు సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని చెప్పుక తిరుగుతుందే తప్ప ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా ప్రజలు గుర్తిం చి ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు శాపనార్థా లు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. వానలు వరదలు కానీ విని ఎరుగని రీతిలో ఈసారి కురవడం జరిగిందని లక్షలాది ఎకరాల పంట నష్టపోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ఏరియల్ సర్వే అంటూ, అధికారులకు నష్టం అంచనా ఆదేశించి చేతులు దులుపుతున్నారని అన్నారు. నష్టపోయిన ఏ ఒక్కరికి ప్రభుత్వం రం గా ఆదుకున్న దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. వరదల వల్ల ఇండ్లు పంట పొలాలు కొట్టుకపోయిన వారు ఇప్పటికీ కోలుకోలేక కొట్టుమిట్టాడుతు న్నారని దసరా దీపావళి ఉత్సవాలను కూడా జరుపుకోవాలని ఇబ్బందుల్లో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి మానవతా విలువలు ఉన్నట్లయితే తక్షణమే కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ఒక్కొక్క కుటుంబానికి5 లక్షల నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాల ని ఆయన డిమాండ్ చేశారు. కొడంగల్ తో సమానంగా కామారెడ్డి ని అభివృద్ధి చేస్తారని ప్రగడ్బాలు పలికిన సీఎం కామారెడ్డి ప్రాంతానికి ఎలాంటి నిధులు కేటాయించలేదని ఆయన విమర్శించారు. రోడ్లు ట్రైన్లు బ్రిడ్జిలు, వాగులు వంతెనలు వరదలకు కొట్టుకుపోయి ప్రజలు నడవలేని పరిస్థితిలో రహదారులు ఉన్నాయని తాత్కాలిక



మరమ్మతులు కూడా చేయడానికి చేతకాని ఈ ప్రభుత్వాన్ని ప్రజలు విసిగించుకు ంటున్నారని ప్రభుత్వాన్ని ఎన్నుకున్న పాపానికి తగిన శిక్ష అనుభవిస్తు న్నామని బాధపడుతున్నారని ఆయ న ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభు త్వాన్ని నడపడానికి కూడా చేతగాని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. ప్రజల విశ్వసనీయత కోల్పోయి ఊగిసలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెడతారని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ ఏ పదవికి పోటీ చేయాలని ఆదేశిస్తే ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేసి ఘనవిజయంతో కాషా య జండా ఎగరవేస్తారని ఆయన ధీమాగా చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి హంగు ఆర్భాటం మంది మార్బలం సైన్యం తో సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

## హార్వెస్టర్స్ వాహనదారుల అవగాహన సదస్సు

**- రవాణా శాఖ, కామారెడ్డి**

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి




జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నరసన్నపల్లి రవాణాశాఖ కార్యాలయంలో హార్వెస్టర్ వాహనదారుల కోసం శనివారం రోజున శనివారం రోజున అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాలో మూడు లక్షల ఎకరాలకుపైగా వరి సాగు జరుగుతుందని, రైతులకు వ్యవసాయ కూలీలు మరియు హార్వెస్టర్ వాహనదారుల సహకారం అత్యంత అవసరమని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి తెలిపారు. వరి కోత సమయాల్లో రైతులకు కనీస మద్దతు ధర లభించేందుకు హార్వెస్టర్ వాహన దారులు కొన్ని నియమాలు, ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు.జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, హార్వెస్టర్ వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలను సక్రమంగా నిర్వహించుకోవాలని, వాహన ఫిట్‌నెస్ సర్టిఫికేట్ చెక్ చేసుకున్న తర్వాతనే వాడుకోవాలని సూచించారు. అలాగే ఇతర జిల్లాలు లేదా రాష్ట్రాలకు హార్వెస్టర్లు తరలించేటప్పుడు అవసరమైన అనుమతులు, పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు.జిల్లా రెవెన్యూ అధికారి మధు మోహన్ మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలందరి సహకారం రైతులకు ఎల్లప్పుడూ ఉంటుందని, హార్వెస్టర్ వాహనదారులు కూడా రైతులతో సమన్వయంగా వ్యవహరించాలని సూచించారు. అపక్వ పంటలను కోయకుండా, సమయానుసారంగా కోత పనులు చేపట్టాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (టెక్నికల్) ప్రసన్న, సుధారాణి, అమర్ ప్రసాద్, మునిసిపల్ అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రవీణ్, నరేంద్ర, కార్తీక్ తదితర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన బంద్

సూర్య.బీర్కూర్

బీర్కూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిసి రిజర్వేషన్ల కొరకు తలపెట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో అన్ని పార్టీల నాయకులు కలసి వ్యాపార సముదాయాలను మరియు విద్యా సంస్థలను మూసి వేయించి బందులో పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ బీసీలకు మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోగు పాండు, పుల్లేని బాబురావు, బాలకృష్ణ, కొర్రి శివకుమార్, దండు గంగాధర్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగిందని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం యొక్క ఉద్దేశం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలని మరియు పోలీసు అమరవీరుల త్యాగాలను తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరిగిందని,రక్తదానం చేసిన వారందరికీ హెల్మెట్లను అందజేశామని రక్తదానం పైన అవగాహననే కాకుండా,ట్రాఫిక్ నిబంధనలను పైన అవగాహన కల్పించడం జరిగింది.దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో 428 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని,ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో రక్తాన్ని ఏ పోలీస్ స్టేషన్లో సేకరించడం జరగలేదని ఇదే ప్రథమమని,దీనికి ఎంతగానో సహకరించిన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ కు,పోలీసు సిబ్బందికి,హెల్మెట్ల ను,అన్నదానానికి సహకరించిన దాతలకు కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ, ఐవిఎఫ్ యువజన విభాగం నాయకులు శైలేందర్ లు పాల్గొనడం జరిగింది.

## కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

**- తాహాసిల్దార్ వెంకటరమణ**

సూర్య- నవీపేట్



తెలంగాణ ప్రభుత్వం మహిళా సమై క్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగిం చుకోవాలని తాహాసిల్దార్ వెంకటరమణ అన్నా రు. మండల కేంద్రంతో పాటు మోకన్ పల్లి, మహం తం, కమలా పూర్, గ్రామాలలో శనివారం ఆయన కొనుగోలు కేం ద్రాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దళారు లకు ధాన్యాన్ని అమ్మి తే తూకంలో మోసం, ధరల్లో వ్యత్యాసంతో రైతులు తీవ్రం గా నష్టపోతారు కాబట్టి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగో లు కేంద్రాలలోని రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించి గిట్టుబా టు ధర పొందాలని సూ చించారు. 2025– 26 కరీఫ్ సీజన్ కు సంబంధిం చి కనీస మద్దతు ధర క్వింటాలు ఏ గ్రేడ్ రకానికి 2389, సాధారణ రకా నికి 2369 రూపాయలు గా ప్రభుత్వం మద్దతు ధరను నిర్ణయించి ందని తెలిపారు. వరి ధాన్యం యొక్క తేమ శాతం 17 ఉండే విధంగా రైతులు చూసుకోవాలని సూచిం చారు. ప్రభుత్వం సూచించిన విధంగా రైతులు నాణ్యత పరిమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా లకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండ ల వ్యవసాయ అధికారి నవీన్ కుమా ర్. ఏపీఎం మహేష్ కుమార్, ఏఈఓ బాజన్న, మండల సమైక్య అధ్యక్షురా లు జ్యోతి, సీసీలు శ్రీనివాస్, సువర్ణ, ప్రవీణ, సువర్ణ వివోఏ లు రమ్య, స్వప్న, సవిత తోపాటు అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేసిన పార్టీలను తరిమికొట్టాలి

సూర్య- బిక్కనూర్



శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా చెప్పి ఎలాంటి చట్టబద్ధత లేకుండా బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని, బిజెపి పార్టీని బీసీలు తరమి కొడుతారని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శనివారం బిసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర బంద్ సంపూర్ణ మద్దతు ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆదేశాల మేరకు స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో బిజెపి పార్టీలు అధికారంలో ఉన్నాయని, జనాభాలో 55 శాతం ఉన్న బీసీలను విస్మరిస్తూ కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులు కోర్టులో కేసులు వేస్తూ బిసి రిజర్వేషన్లతో మభ్యపెడుతున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలందరూ రెండు పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఇప్పటికైనా తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్లను జీవో 9 ని అమలు చేసి, కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు బందుకు మద్దతుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తునికి వేణు, పట్టణ మాజీ ఉపసర్పంచ్ బోడ నరేష్, భూమి రెడ్డి, వెంకట్ రెడ్డి, అంబాల్ల మల్లేశం, మహేందర్ రెడ్డి, బుర్రి గోపాల్, బిక్షపతి, ప్రభాకర్ పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బంద్ ప్రశాంతం

**- బీసీ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిజెపి, బి.ఆర్.ఎస్, సిపిఎం బందుకు మద్దతు**

**- డిపోలకే పరిమితమైన బస్సులు**

**- దుకాణాలు బంద్, బందోబస్తు నిర్వహించిన పోలీసులు**

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



బీసీ ఐక్య కార్యాచరణ సమితి ఇచ్చిన బందు పిలుపు ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం ఐదు గంటలకే బీసీ సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సిపిఎం, విద్యార్థి సంఘాలు నాయకులు బస్టాండ్ వద్దకు వచ్చి బస్సులు వెళ్లకుండా అడ్డుకొని ఆందోళన నిర్వహించారు. దుకాణాలు స్వచ్ఛందంగా బంద్ చేపట్టారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మండల కేంద్రాలు తోపాటు పటాన్ కేంద్రాలు జిల్లా కేంద్రంలో బీసీ సంఘాలు బందు పిలుపుకు వ్యాపార వాణిజ్య వర్గాలు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించాయి.ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. కామారెడ్డి కొత్త బస్టాండ్ నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహిం చారు. బీసీ సంఘాల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నిక ల్లో42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా కొనసాగుతుంది. ఆర్టీసీ బస్సులు డిపోల నుంచి కదలలేదు. బయట నుంచి వచ్చిన బస్సులను బస్టాండ్ లోకి రాకుండా బీసీ సంఘాల నాయకులు అడ్డుకున్నారు.



# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

### - సమాజ దాతృత్వానికి నిదర్శనం - జిల్లా రెవెన్యూ అధికారి మదన్మోహన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మత్స్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రోజున శనివారం రోజున సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మదన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కన్నా గొప్ప దానం మరొకటి లేదు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రక్తదానంలో పాల్గొంటే, అత్యవసర పరిస్థితుల్లో ఎన్నో ప్రాణాలను కాపాడగలము" అని ప్రజలను రక్తదానాని కి . రక్తదానం ఒక గొప్ప మానవతా కర్తవ్యమేకాక, సమాజంలో



సానుభూతి మరియు ఐక్యతకు చిహ్నం. ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది యువతను, ప్రజలను స్ఫూర్తిపరుస్తాయి. జిల్లాలో ప్రతి వ్యక్తి రక్తదానం చేయగలిగితే, ఏ ఒక్క రోగి రక్తం కోసం ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి పి. శ్రీపతి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ యం. రాజన్న, వైస్ ఛైర్మన్ ఏ. నాగరాజు గౌడ్, జిల్లా కరస్పాండెంట్ డా. పి.వి. నర్సింహా, మత్స్య శాఖ సిబ్బంది, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు. మొత్తం 40 మంది ఉత్సాహంగా రక్తదానం చేశారు. యెల్లారెడ్డి మండలం భిక్నూర్ గ్రామానికి చెందిన మత్స్యకా రులు కూడా పాల్గొనడం విశేషం. జిల్లావ్యాప్తంగా ప్రజలు ఈ కార్యక్రమానికి మంచి స్పందన చూపడం వలన రక్త యూనిట్ల సేకరణ గణనీ యంగా జరిగింది. జిల్లా మత్స్యకార అధికారి పి. శ్రీపతి , రెడ్ క్రాస్ సొసైటీ తరపున కార్యక్ర మంలో పాల్గొన్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరం సామాజిక సేవా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, కామారెడ్డి జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

# డిసిసి అధ్యక్ష పదవి కోసం 30 మంది దరఖాస్తు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది ఇందులో భాగంగానే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక కోసం కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ బాన్సువాడ, నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అనంతరం కామారెడ్డి పట్టణ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా వివిధ సెల్స్ అధ్యక్షులతో మరియు దరఖాస్తులు పెట్టుకున్న 30 మందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోలడిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్ పాల్గొన్నారు. ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల మాట్లాడుతూజిల్లాలోని నాలుగు నియోజకవర్గాల లో మండల అధ్యక్షులు ,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ



అధ్యక్షులుకుల సంఘాలు విద్యార్థి సంఘాలు సివిల్ సొసైటీస్ తో ప్రత్యేకంగా మాట్లాడడం జరిగిందిజిల్లా మొత్తంలో 30 మంది దరఖాస్తులు చేసుకున్నారు ప్రతి ఒక్కరితో ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది అందరి సూచనలు స్వీకరించడం జరిగింది మేము స్వీకరించిన దరఖాస్తులు మరియు వారి అభిప్రాయాలను ఎఐసిసికి ప్రత్యక్షంగాను మరియు ఆన్లైన్లోనూ అందిస్తున్నాం సంఘటన్ సృజన్ అభియాన్ దేశవ్యాప్త కార్యక్రమం ఇది పార్టీని పటిష్టం చేయడానికి పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికిదేశవ్యాప్తంగా యువత, మహిళలు,అన్నగారిన వర్గాల గొంతుక వినిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది కాంగ్రెస్ ప్రజల కోసం పోరాడుతుంది అని చెప్పారు.పార్టీ సిద్ధాంతం కులం, మతం సంబంధం లేకుండా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అందరినీ కలుపుకుని పోతుందని ఆయన చెప్పారు. యువకులు, విద్యావంతులు మరియు సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటాం మాపర్యటన తర్వాత, నెల రోజుల లోపు నియామకాలను ఖరారు చేయడానికి రాష్ట్ర నాయకత్వానికి నివేదికలు సమర్పించబడతాయి. రాజ్యాంగ విలువలు, రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు మండలాల ఇన్చార్జీలు సర్పంచ్లు మాజీ మండలాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య వేల్పూర్**



పచ్చల నడుకుడ గ్రామంలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న వరి పంట కొనుగోలు కేంద్రాలను వేల్పూర్ తహసిల్దార్ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కిసాన్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్ మాట్లాడుతూ రైతులు దళారులు ను ఆశ్రయించకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మద్దతు ధర ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దాన్యంలో ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389, రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలు, ప్రభుత్వం చెల్లిస్తుందని అలాగే మొక్కజొన్న పంటకు మద్దతు ధర 2400 రూపాయలు చెల్లించడం జరుగుతుందని ప్రతి రైతు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రైతులు తేమశాతాన్ని సరిపడా తీసుకువచ్చి విక్రయాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గడ్డం లింభారెడ్డి సెక్రటరీ మోహిత్ ఏఈఓ మౌనిక కిసాన్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడాల మోహన్ మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సూర్య వేల్పూర్**



మండలంలోని పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పోచంపల్లిలో వేస్తున్న సందర్భంగా ఇట్టి కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గంగాధరయ్య ఆకస్మిక తనిఖీ చేశారు .ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సకాలంలో గాలికుంటు నివారణ టీకాలు వేసుకోవాలని గాలికుంటు వ్యాధి వచ్చినప్పుడు పశువులు గర్భస్రావము జరుగుతుందని, పాల దిగుబడి తగ్గుతుందని, నోటిలో పుండ్లు ఏర్పడడం వల్ల సరిగా ఆహారం తీసుకోకపోవడం నిరసించడం, గిట్టాల మధ్య పుండ్లు ఏర్పడి సరిగ్గా నడవలేక పోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. కనుక రైతులు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా పశువులకు వేయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్ రెడ్డి,గ్రామ అభివృద్ధి కమిటీ, పశువైద్య సిబ్బంది సురేష్, జూనియర్ ఆఫీసర్ గంగాధర్ ,లైఫ్ స్టాక్ అసిస్టెంట్ దయానంద్, గోపాలమిత్ర పాల్గొన్నారు.

## బీసీ బంద్ సంపూర్ణం

**సూర్య- నవీపేట్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన బంద్ పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలో జరిగిన బంద్ కు అధికార పార్టీతో పాటు బిజెపి, బిఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించి బంద్ లో పాల్గొన్నాయి. కాంగ్రెస్ పార్టీ మినహా మిగతా పార్టీలన్నీ బీసీ రిజర్వేషన్ కు మద్దతుగా బంద్ లో పాల్గొని వెళ్లిన తర్వాత చివర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌరస్తాలో నిరసన తెలిపి ముగించారు. బంద్ సందర్భంగా మండలంలో అత్యవసర సేవలు మినహా వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి మద్దతు ప్రకటించాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు పలు ప్రాంతాల్లో భద్రత ఏర్పాట్లు చేయడంతో బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు మా హక్కు అని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు పెంపు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు, విద్యారంగంలో రాయితీలు వంటివి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ బంద్ లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**సూర్య వేల్పూర్**



రామన్నపేట గ్రామంలో అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు శోభన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఉప్పు లక్ష్మి కి 60000, సిద్దుల నరసయ్య 22000, కంచరి గంగాధర్ 20000, తంగేపు లక్ష్మి 29,000, శ్రీనివాస్ గౌడ్ 13000, వడ్డే దుర్గయ్య 15 వేల రూపాయల చొప్పున చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. దీనికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి బాల్కొండ ఇంచార్జ్ సునీల్ రెడ్డికి బాధితుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శోభన్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ,హరీష్ గౌడ్, లింబరెడ్డి, టెడ్డీ భువనేశ్వర్, బూరుగుపల్లి చిన్న గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిసి బంద్ సంపూర్ణం

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో శనివారం బంద్ సంపూర్ణంగా జరిగింది. వ్యాపార సముదాయాలు పాఠశాలలు స్వంచందంగా మూసివేసి బంద్ కు మద్దతు పలికారు. ఈ సనందర్భంగా బిసి లకు 42శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేద్దామని బి సి నాయకులు అన్నారు. బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా,బంద్ కార్యక్రమాలలో పాల్గొని ప్రసంగించారు.తెలంగాణ సాధన కోసం ఎలాగైతే సబ్బండ వర్గాలు ఏకమై తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో అదేవిధంగా బిసి రిజర్వేషన్లను కూడా సాధించు కొందామని పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ను శాసన సభలో ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రప్రభుత్వ ఆమోదం కోసం పంపడం జరిగిందని అన్నారు కేంద్రం కూడా బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని,ఇది తెలంగాణలో బీసీలందరి కోరిక అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిప్ప మోహన్ ,మల్లప్ప పటేల్ ,శ్యామప్ప ,మొగలా గౌడ్,ఇందిరమ్మ, అహ్మద్,బిఆర్ ఎస్ నాయకులు విజయ్ దేశాయ్,బీజేపీ నాయకులు సుభాష్ తానాజీ ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు కాపాడే పోలీసుపై హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ఏబీవీపీ -పోలీసును హత్య చేసిన రియాజ్ ను వెంటనే ఎన్కౌంటర్ చేయాలి**

**-ఏబీవీపీ డిమాండ్**

**సూర్య ఇందూర్**

ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తాలో నిందితుడు రియాజ్ అరబ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఇందూరు విభాగ్ కన్వీనర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేటువంటి పోలీసుల పైన హత్యలు దాడులు చేయడం దుర్మార్గమైన పని పోలీస్ ప్రమోద్ పై కత్తిపోట్లు పొడిచి చంపినటు వంటి నిందితుడు రియాజ్ వెంటనే ని పట్టుకొని నడిరోడ్డు పైన ఉరితీయాలని డిమాండ్




చేస్తున్నాం ఇలాంటి నిందితులు ఉన్నటువంటి ఈ ఏరియాలలో ఇంతకుముందే ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్టు తెలిసినప్పటికీ రాజకీయ నాయకులు పోలీసులు పట్టించుకోనటువంటి పరిస్థితి ఉండేది ఇప్పటికైనా ఇలాంటి ఏరియా లలో స్పెషల్ టీం లను ఉంచి ఎల్లప్పుడూ నిరంతరం నిగా ఉండేలా పోలీసుల రక్షణ వ్యవస్థలను ఉంచాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని నిజామాబాద్ సిపి ని ఏబీవీపీ కోరారు. ఈ కార్యక్రమంలో ఇందూరు జిల్లా కన్వీనర్ బాలకృష్ణ కంటేశ్వర్ జోనల్ ఇంచార్జ్ దుర్గా దాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోపి,కార్తీక్, చంద్ర,అఖిలేష్, బాలకృష్ణ, గోపి,శ్రేయస్, మణికంఠ, రాజేష్,టోనీ,ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది కుటుంబాన్ని పరామర్శించి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిన భార్ అసోసియేషన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి న్యాయస్థానానికి చెందిన భార్ అసోసియేషన్ సభ్యులు జూని యర్ న్యాయవాది గాంధారి మండలానికి చెందిన సామల సుధీర్ కుమార్ అనే వ్యక్తి గుండెపోటుతో చనిపోవడంతో నేడు వారి కుటుంబ సభ్యులను కామారెడ్డి భారసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ తో పాటు బార్ ఆసోసియేషన్ సభ్యులు ఇతర సభ్యులు తదితరులు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ వారి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బార్ అసో సియేషన్ సభ్యుల సహకారంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయ డం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి సీనియర్ న్యాయవాదులు జగన్నాథం వెంకటరామిరెడ్డి న్యాయవాదులు రాజు రాజశేఖర్ శరత్ గాంధారి మాజీ ఎంపీటీసీ తూర్పు రాజులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ మృతికి ఘనంగా నివాళులు

**సూర్య- నవీపేట్**



జిల్లా కేంద్రంలో పాత నేరస్థుడు రౌడీ షీటర్ షేక్ రియాజ్ కత్తితో విచక్ష ణారహితంగా దాడి చేయడంతో సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ దారుణ హత్యకు గురై ఘటన యావత్ ప్రజానీకాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. నిందితుని పట్టుకొని తీవ్రంగా శిక్షించాలని మండల కేంద్రంలో శనివారం నిజామాబాద్, బాసర రహదారిపై స్థానిక యువకులు క్యాండిల్ ర్యాలీ నిర్వ హించి సిసిఎస్ కానిస్టేబుల్ అమర్ రహే అంటూ నినాదాలు చేసి శ్రద్ధాం జలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడు తూ. ముందుగా కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. నిందితుని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీసు శాఖని కోరారు. కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, పిల్లి శ్రీకాంత్, రాధా, శ్రీనివాస్ గౌడ్, భాను గౌడ్, రాజేందర్ గౌడ్, రాజశేఖర్, భూషణ్, గణేష్, రాము, ప్రవీణ్, నవీన్, అరవింద్ రెడ్డి, వెంకట్, సందీప్, సురేష్, సాయినాథ్ వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## బంద్ ప్రశాంతం

**సూర్య బీబీపేట్**



మండలం కేంద్రంతో పాటు పలు గ్రామాలు శనివారం నాడు బీసీ ఐక్యవేదిక పిలుపు మేరకు ప్రశాం తంగా బందు జరిగింది. అనంత రం వారు మాట్లాడుతూ 42% బీసీ రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేది నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 1500 వందల సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై సంతకాలు చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**-నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజల సమస్యలను తీర్చుతున్న రూరల్ ఎమ్మెల్యే**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నగరంలోని గూపన్ పల్లి బైపాస్ లో గల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఒకే రోజు 1500 ల సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై సంతకాలు చేశారు. నియోజకవర్గ ప్రజల క్షేమం కొరకు, ప్రతినిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారు. నియోజకవర్గ ప్రజలు అనారోగ్య సమస్యల వల్ల ప్రైవేటు ఆసుపత్రిల్లో చూయించుకొని బిల్లు చెల్లించిన తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఎమ్మెల్యే భూపతి రెడ్డి వద్ద దరఖాస్తు చేసుకోవడం జరుగుతున్నది. రికార్డు స్థాయిలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు వస్తున్నాయి. రాజకీయ పార్టీలకు అతీతంగా, ప్రజలకు కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ, సీఎం రిలీఫ్ ఫండ్ దరఖా స్తులను స్వీకరించి, వేను వెంటనే హైదరాబాదులోని సచివాలయానికి పంపడం జరుగుతుంది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రాగానే మండలాల గ్రామాల వారీగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అందజేస్తున్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన గౌడ సంఘం నాయకులు


**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. శనివారం వారు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి గ్రామ సమస్యలను వారికి వివరించడంతో స్పందించిన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడంతో ఎమ్మెల్యేను గౌడ సంఘం నాయకులు శాలువతో ఘనంగా సత్కరించారు. వీరితోపాటు లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నార గౌడ్ ను షాలువతో సన్మానించా రు. ఎమ్మెల్యే కలిసినవారు గౌడ సంఘం మండల నాయకులు మనోహర్ గౌడ్,శంకర్ గౌడ్,రవి గౌడ్,పండర్ గౌడ్,సుదర్శన్ గౌడ్,భాస్కర్ గౌడ్,ప్రసాద్ గౌడ్,సంగన్న గారి భాస్కర్ గౌడ్,కిష్టాగౌడ్,సోమగౌడ్,సుభాష్ గౌడ్, అంజా గౌడ్,ఈశ్వర్ గౌడ్,సిద్ధగౌడ్,పోతన్ గౌడ్ రామచంద్రం,అంజాగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపల దుస్థితి

**సూర్య బాల్కొండ:**



బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామం లో వీధి దీపాలు వెలగడం లేదు సంబంధిత గ్రామ పంచా యతీ అధికారులకు తెలపగ స్థానిక విద్యుత్ అధికా రులు వీధి దీపాలు పెట్టడానికి ఎల్ సి ఇవ్వడం లేదు అని పేర్కొన్నారు. రాత్రి పూట పాలు చోట్ల వీధి దీపాలు లేక ఇబ్బందులు గురి అవుతున్నం అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బీసీ బంద్ విజయవంతం

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా శనివారం తలపెట్టిన బీసీ బంద్ ప్రశాంతంగా విజయవంతం అయింది. తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చిన తెలంగాణ బంద్ లో భాగంగా, జుక్కల్ నియోజకవర్గం లో బీసీ సంఘాలు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, బీసీ వర్గాల రాజకీయ, సామాజిక సాధికారత కోసం రిజర్వేషన్ల సాధన కోసం పార్టీలకు అతీతంగా పోరాటం చేయాలన్నారు. బీసీ వర్గాల జనాభాకు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం న్యాయసమ్మతమైన డిమాండని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులతో పాటు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బంద్ సందర్భంగా నియోజకవర్గంలోని 8 మండలాల్లో వ్యాపార, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. బంద్ ప్రశాంతంగా ముగిసింది.

## బీసీ బంద్ ప్రశాంతం

**సూర్య మాక్లూర్**



రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మండల కాంగ్రెస్ నాయకులు బీసీ బంద్ ను ప్రశాంతంగా నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరాల్సిందే అని డిమాండ్ చేస్తూ బీసీ బంద్కు పిలుపునిచ్చాయి. దీంతో విద్యాసంస్థలు సెలవులు ప్రకటించాయి. మరోవైపు వ్యాపార, వాణిజ్య సంస్థలు సైతం బంద్ కు మద్దతుగా నిలిచాయి. అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో శాంతియుత వాతావ రణంలో ఈ బంద్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,విండో మాజీ ఛైర్మెన్ అశోక్, మాజీ సర్పంచ్ రాజు,మండల యూత్ అధ్యక్షుడు వినోద్,ఆరిఫ్, పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ప్రమోద్ మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**

**సూర్య ఇందూర్**



శుక్రవారం రాత్రి నిజామాబాద్ నగరం లో హత్యకు గురైన కానిస్టేబుల్ ప్రమోద్ హత్య దిగ్భ్రాంతికి గురి చేసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఎవరైతే రౌడీ మూకలు ఈ హత్య వెనుక ఉన్నాయో వారిని వెంటనే శిక్షించాలని జిల్లా సీపీ ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం పట్ల సానుభూతి తెలియజేస్తూనే దానికి కారకులైన వారిని శిక్షించాలని ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేస్తూనే వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

## జిల్లా వైద్య కళాశాలకు పీడియాట్రిక్ విభాగంలో నాలుగు పీజీ సీట్లు పెంపు

**సూర్య ఇందూర్:**




నిజామాబాద్ వైద్య కళాశాలకు పీడియాట్రిక్ విభాగంలో 4 పీజీ సీట్లు పెంపు జరిగింది, పాత 3 సీట్లతో కలిపి, ఏడు పీజీ సీట్లకు పెరిగాయి. డెర్మటాలజీ విభాగంలో 4 పీజీ సీట్లు నూతనంగా అందుబాటులోకి వచ్చాయి. డా.క్రిష్ణమోహన్ ప్రిన్సిపాల్ మరియు డా.శ్రీనివాస్ సూపరింటెం డెంట్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పీజీ సీట్లు పెరగడంతో మరింత సేవలు మెరుగవుతాయని ఆనందం వ్యక్తంచేశారు. వైస్ ప్రిన్సిపాల్లు,జలగం తిరుపతి రావు,డా నాగమోహన్,డా కిషోర్,హెచ్.ఓ.డి లు మరియు ఫ్యాకల్టీ మరియు ఆఫీస్ సూపరింటెండెంట్ నాగరాజు మరియు సిబ్బంది, సహకార ంతోనే సాధ్యమైందని తెలిపారు. మన వైద్య విద్యార్థులకు కూడా పీజీ సీట్లు స్థానికంగా లభిస్తాయని మరియ రోగులకు వైద్య సేవలు మరింత మెరుగు అవుతాయని తెలిపారు.

# "మళ్లీ కలిసిన క్షణం" షార్ట్ ఫిలిం విడుదల

**సూర్య, నాగిరెడ్డిపేట్,**

షార్ట్ ఫిలింస్ రంగంలో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రానికి చెందిన యువకులు అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కొంతమంది యువకులు తాము పుట్టిన ఊరు పై మమకారంతో ఊరు పేరునే "కేరాఫ్ గోపాల్ పేట్" అనే ఛానల్ గా మార్చి షార్ట్ ఫిలింస్ నిర్మిస్తున్నారు. కాగా వారు ఇటీవల వినూత్నంగా "మళ్లీ కలిసిన క్షణం" అనే షార్ట్ ఫిలిం ను దర్శకుడు వరుణ్ దండు దర్శక త్వంలో, నిర్మాత కంచనపల్లి ప్రవీణ్ గౌడ్ స్థానిక నటీనటులతో నిర్మించారు. ఈ మళ్లీ కలిసిన క్షణం షార్ట్ ఫిలిం




ను దీపావళి పండుగ సందర్భంగా శనివారం రాత్రి నిర్మాత ప్రవీణ్ గౌడ్ కేక్ కట్ చేసి హట్టహాసంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మళ్లీ కలిసిన క్షణం షార్ట్ ఫిలిం నిర్మాత ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ కేరాఫ్ గోపాల్ పేట్ ఛానల్ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేపట్ట డంతో పాటు, ప్రస్తుత సమాజంలో యువతకు ఆదర్శంగా నిలిచి సమాజానికి ఉపయోగపడే కథాంశాలతో షార్ట్ ఫిలిమ్స్ నిర్మిస్తున్నట్లు తెలి పారు. మళ్లీ కలిసిన క్షణం షార్ట్ ఫిలిం లో హీరోగా గోపాల్ పేట్ యువకుడు ఎండి. గఫూర్, హీరోయిన్ గా నిజామాబాద్ కు చెందిన మౌనిక లు నటించారన్నారు. ప్రేక్షకులు తాము నిర్మించిన 'మళ్లీ కలిసిన క్షణం' షార్ట్ ఫిలిం ను యూట్యూబ్ లోకి వెళ్లి కేరాఫ్ గోపాల్ పేట్ అని టైప్ చేసి షార్ట్ ఫిలిం ను వీక్షించి ఆదరించాలని కోరారు.

# బంద్ ప్రశాంతం

**- బీసీ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిజెపి, బి.ఆర్.ఎస్,సిపిఎం బందుకు మద్దతు - డిపోలకే పరిమితమైన బస్సులు**

**- దుకాణాలు బంద్, బందోబస్తు నిర్వహించిన పోలీసులు**

**21సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బీసీ ఐక్య కార్యాచరణ సమితి ఇచ్చిన బందు పిలుపు ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం ఐదు గంటలకే బీసీ సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సిపిఎం, విద్యార్థి సంఘాలు నాయకులు బస్టాం డ్ వద్దకు వచ్చి బస్సులు వెళ్లకుండా అడ్డుకొని ఆందోళన నిర్వహించారు. దుకాణాలు స్వచ్ఛందంగా బంద్ చేపట్టారు. పోలీసులు బందోబస్తు నిర్వహి ంచారు. మండల కేంద్రాలు తోపాటు పటాన్ కేంద్రాలు జిల్లా కేంద్రంలో బీసీ సంఘాలు బందు పిలుపుకు వ్యాపార వాణిజ్య వర్గాలు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించాయి.ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. కామారెడ్డి కొత్త బస్టాండ్ నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహిం చారు. బీసీ సంఘాల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నిక ల్లో42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా కొనసాగుతుంది. ఆర్టీసీ బస్సులు డిపోల నుంచి కదలలేదు. బయట నుంచి వచ్చిన బస్సులను బస్టాండ్ లోకి రాకుండా బీసీ సంఘాల నాయకులు అడ్డుకున్నారు.















## ప్రమాదం అంచున... ఫైబర్ కేబుల్ స్తంభం

**సూర్య కామారెడ్డి టౌన్**

పట్టణంలోని కల్కి నగర్ కాలనీలో రోడ్ నెంబర్ 3 లో కరెంటు స్తంభాలు అస్తవ్యస్తంగా ఉండడంతో పాటు లూసు వైర్లతో కొన్ని ఫైబర్ కు వేసినటువంటి స్తంభాలను గాలులు వచ్చినప్పుడు కరెంటు తీగలు ఫైబర్ కోసం వేసినటు వంటి స్తంభాలను తాగుతున్నాయని ఎప్పుడు కరెంటు వస్తుందో తెలియక పిల్లలకు పెద్దలకు ఎప్పుడు కరెంటు షాక్ తగులుతుందో తెలియని పరిస్థితుల్లో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని కోరారు.



## అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో

**- బీసీ ల బంద్ విజయవంతం**

**సూర్యనాగిరెడ్డిపేట్,**



నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం మండల బీసీ నేతలు రాస్తారోకో జరిపారు.42 శాతం బీసీ రిజర్వేషన్ ల పై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో హైదరాబాద్ – బోధన్ జాతీయ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహిం చారు. బంద్ సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ దుకాణాలు, హొటళ్లు మూసి ఉంచారు. మండల కేంద్రంలో బీసీ నేతలు బైక్ ర్యాలీ నిర్వహించి బంద్ పాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని, బీసీలకు తగిన న్యాయం చేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీలకు చెందిన అఖిల పక్షం నాయకులు మాజీ ఎంపీపీ దివిటి రాజ్ దాస్ , గుర్రాల సిద్దయ్య, బాలయ్య, సాయిబాబ, రామచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దివిటి కిష్టయ్య , పర్వత్ రావు, సురేందర్ గౌడ్, శ్రీరామ్ గౌడ్, సంగయ్య, షాహెద్ పాష, ఇమామ్, సాయ గౌడ్, షకీల్, ఫారూఖ్, లక్ష్మణ్,వెంకయ్య, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన చేపల వేట

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని భవానిపేట్ గ్రామ పెద్ద వాగులో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు లింగంపేట ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు.అయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయ భవానిపేట్ గ్రామానికి చెందిన బ్యాగరి రాజయ్య 52 అనే వ్యక్తి భవానిపేట గ్రామ శివారు లోని సర్వే నెంబర్ 560/2/2 గల భూమి ప్రక్కనున్న వాగులో కరెంట్ వైర్ తో చేపలు పడుతుండగా ప్రమాధావాషత్తు విద్యుత్ సరఫరా అయి మృతిచెందాడన్నారు.బ్యాగరి రాజయ్య భార్య గతంలోనే మృతి చెందిందని అతనికి పిల్లలు లేరన్నారు. సదాశివ్ నగర్ మండలం ఉత్నూర్ గ్రామానికి చెందిన మృతుని అక్క గైని లక్ష్మి దగ్గరికి అప్పుడప్పుడు పోయి వచ్చేవాడని అన్నారు.మృతుని అక్క గైని లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామ న్నారు.

## బీసి బంద్ సక్సెస్

**సూర్యలింగంపేట్**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ నిర్వహించిన బంద్ శనివారం లింగంపేట్ మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో సక్సెస్ అయిం ది.ఐక్యవేధిక ఆధ్వర్యంలో బీసీలకు మద్దతుగా పట్టణ ప్రజలు,వివిధ దుకా ణ,వ్యాపార, సముదాయాలు,స్వచ్ఛందంగా బందు చేసి సమ్మెకు సంఘీభా వం తెలిపాయి.ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాఠశాలలు,జూనియర్ కళాశాలను బందు చేయించారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యులు బీసీలకు జరుగు తున్న అన్యాయాలను ప్రజలకు వివరిస్తూ బందులో పాల్గొన్నారు. వీరితోపా టు మండలంలోని పోల్కంపేట్,వివిధ గ్రామాల్లో దుకాణ సముదాయాలు, స్వచ్ఛందంగా బంద్ చేసి బీసీ బందుకు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ బందులో ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని బానాపూర్ తండాలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల కు ఎంపీడీవో నరేష్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మంజూరై వివిధ కారణా లతో ఇండ్లు కట్టుకోకుండా ఉన్న లబ్ధిదారులకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కమిటీ సభ్యుల ప్రోత్సా హంతో వారికి ఇందిరమ్మ ఇండ్లు మార్కెట్ ఇవ్వడం జరిగింద న్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యద ర్శి ఫరిదా,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.